**BASS- INDIA PRESS CLIPPINGS**

# భారత్ అభ్యుదయ సేవా సమితి సేవలు ప్రశంసనీయం

**గుంటూరు కల్చరల్ , సెప్టెంబర్ 2 (ప్రభన్యూస్) :** భారత్ అభ్యుదయ సేవా సమితి (BASS) సేవలు ప్రశంసనీయమని జిల్లా చైల్డ్ వెల్ఫేర్, కోవిడ్ వింగ్ అధికారి విజయకుమార్ అన్నారు. స్థానిక ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్, కోవిడ్ వింగ్ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ కరోనా బారిన పడిన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన బాస్ వంటి స్వచ్ఛంద సంస్థలు గత ఆరు నెలలుగా చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భారత అభ్యుదయ సేవా సమితి ప్రధాన నిర్వాహకులు చుక్క జోసెఫ్ ఆంటోని మాట్లాడుతూ ఆరు నెలలుగా నగరంతోపాటు గ్రామీణ గ్రామాలలోని 3500 మంది పేదలకు నిత్యఅవసరాల తోపాటు హెచ్ఐవి, క్యాన్సర్ రోగులకు కూడా అన్ని రకాల వైద్య సేవలు, ఆర్థిక సహకారం అందించామన్నారు. కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న వందమంది ఉపాధ్యాయులకు బియ్యము, కంది పప్పు, గోధుమపిండి, రవ్వ, పామాయిల్, సబ్బులు, ఇతర నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో చుక్క చంద్రపాల్, మధుసూదన రావు, పలు పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Thu, 03 September 2020
https://epaper.prabhanews.com/c/54677219

# భారత్ అభ్యుదయ సేవా సమితి సేవలు ప్రశంసనీయం

## --జిల్లా చైల్డ్ వెల్ఫేర్ మరియు కోవిడ్ వింగ్ అధికారి విజయ్‌కుమార్

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్2, ప్రభాతవార్త :**

కరోనా బారినపడి పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర దుస్థితిని ఎదుర్కొంటున్న సందర్భంలో భారత్ అభ్యుదయ సేవా సమితి (బాస్) వంటి స్వచ్ఛంద సంస్థలు గత 6నెలలుగా చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ మరియు కోవిడ్ వింగ్ అధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో నగరంలోని వివిధ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న వందమంది ఉపాధ్యాయులకు బియ్యం, కందిపప్పు, గోధుమపిండి, రవ్వ, పామాయిల్, సబ్బులు తదితర నిత్యావసరాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా భారత్ అభ్యుదయ సేవా సమితి (బాస్) ప్రధాన నిర్వాహకులు చుక్కా జోసఫ్ ఆంటోని మాట్లాడుతూ గత 6నెలలుగా నగరంతోపాటు గుంటూరు సమీప గ్రామాల్లోని 3500మంది పేదలకు నిత్యావసరాలతో పాటు హెచ్ఐవి, క్యాన్సర్ రోగులకు కూడా అన్ని రకాల వైద్యసేవలు, ఆర్థిక సహకారం అందించామని తెలియజేశారు. కార్యక్రమంలో చుక్కా చంద్రపాల్, మధుసూదనరావు, పలు పాఠశాలల ప్రిన్సి పాల్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంటూరు వార్త Thu, 03 September 2020
https://epaper.vaartha.com/c/54677975

# నిత్యావసరాల పంపిణీ అభినందనీయం

**రేపల్లె**

రేపల్లె, అక్టోబరు 27: దివ్యాంగులను గుర్తించి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయ డం అభినందనీయమని తహసీల్దార్ విజయశ్రీ అన్నారు. మంగళవారం పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్లో అరుణ శ్రీ వికలాంగుల సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులను గుర్తించిన భారత్ అభ్యుదయ సేవా సమితి, నెహ్రూ యువజన సంఘం 50 మందికి నిత్యావసరాలు పంపిణీ చేయ టం వారి సేవకు నిదర్శనమన్నా రు. కార్యక్రమంలో అరుణ శ్రీ వికలాంగుల సేవాసంఘం సభ్యులు, భారతీయ అభ్యు దయ సేవా సమితి సభ్యులు, నెహ్రూ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.




నిత్యావసర వస్తువులను దివ్యాంగులకు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ విజయశ్రీ

ఆంధ్రజ్యోతి Wed, 28 October 2020
https://epaper.andhrajyothy.c

# దివ్యాంగులకు నిత్యావసర సరుకుల అందజేత



**రేపల్లె రూరల్:** అరుణశ్రీ వికలాంగుల సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత్ అభ్యుదయ సేవాసమితి (బాస్) సహకారంతో పట్టణంలోని దివ్యాంగులకు మంగళవారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కోవిడ్–19 విపత్కర పరిస్థితుల్లో దివ్యాంగులను ఆదుకునేందుకు బాస్ సంస్థ తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బాస్ సంస్థ వ్యవస్థాపకుడు జోసఫ్ ఆంటోని, అరుణశ్రీ వికలాంగుల సంక్షేమ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 28 October 2020
https://epaper.sakshi.com/c/55977202

# దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ

**రేపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త :**

కరోనా పరిస్థితులలో దివ్యాంగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తహశీల్దార్ విజయశ్రీ అన్నారు. మంగళవారం భారత్ అభ్యుదయ సేవా సమితి అందించిన నిత్యావసరాలను అరుణశ్రీ




**దివ్యాంగులకు భారత్ అభ్యుదయ సేవా సమితి అందించిన నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న తహశీల్దార్ విజయశ్రీ**

వికలాంగుల సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీరవల్లి కోటయ్య కల్యాణ మండపంలో 50 మంది దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత్ అభ్యుదయ సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. భారత అభ్యుదయ సేవా సమితి, నెహ్రూ యువజన సంఘం చేస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత అభ్యుదయ సేవా సమితి ఫౌండర్ జోసెఫ్, అరుణశ్రీ వికలాంగుల సేవా ంక్షేమ సంఘం, నెహ్రూ యువజన సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Wed, 28 October 2020
https://epaper.vaartha.com/c/55977277

# 150 కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

**పల్లెకోన(భట్టిప్రోలు):** కరోనా నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి భారత అభ్యుదయ సేవా సమితి (బీఎఎస్ఎస్) చేయూతనిచ్చింది. భట్టిప్రోలు మండలం పల్లెకోనకు చెందిన 150 మంది కుటుంబాలకు ఆదివారం సేవా సమితి నిర్వాహకులు చుక్కా జోసఫ్ ఆంథోని సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వీటిని పంచాయతీ కార్యదర్శి ఎస్.రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బీఎఎస్ఎస్ సభ్యురాలు నూతక్కి కవిత, గ్రామ పార్టీ నాయకులు దున్నా తిరుపతిబాబు, ఎన్.ప్రసాద్, ఎన్.ప్రభాకర్, పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




**సరుకులు పంపిణీ చేస్తున్న బీఎఎస్ఎస్ నిర్వాహకులు**


Mon, 20 July 2020
https://epaper.sakshi.com/c/53602147


# పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

రేపల్లె ఆంధ్ర జనం న్యూస్ (శ్రీనివాసరావు) భట్టిప్రోలు మండలంపల్లేకొన గ్రామంలో కరోనా వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకి భారత అభ్యుదయ సేవ సమితి చుక్క జోసెఫ్ అంతోనీ సహకారంతో రెండవ సారి 110 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో %BASS% సభ్యురాలు




నూతక్కి కవిత, వైఎస్సార్సీపీ స్టేట్ లీగల్ జనరల్ సెక్రెటరీ సేరు శ్రీనివాస రావు , నూతక్కి అరుణ రావు , వైఎస్సార్సీపీ %MPTC% అభ్యర్థి దున్న తిరుపతి బాబు, నెహ్రూ యువ కేంద్రం రేపల్లె బ్లాక్ సమన్వయకర్త అమర్తలూరు శివకృష్ణ,ఎన్ ప్రసాద్, వై హిజ్కియా,ఎన్ ప్రభాకర్,పీ కిరణ్, రవీంద్ర, డేవిడ్, క్రిష్ణ మూర్తి పాల్గొన్నారు.

# నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న
చంద్రపాల్, జ్ఞాన్ రాజ్‌పాల్, సంస్థ సభ్యులు

**సత్తెనపల్లి టౌన్, అక్టోబర్29 (ప్రభన్యూస్):** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం బాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బాస్ సేవా సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ జోసఫ్ ఆంథోనీ ఆధ్వర్యంలో ప్లీడర్లు మరియు గుమాస్తా లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చుక్కా చంద్రపాల్ సంస్థ సభ్యులు, కాంగ్రెసు పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తా లక్ష్మయ్య ,షేక్ చాన్ బాషా ,షేక్ సైదా ,సందె పోగు గాంధీ, సిద్ధాల మొహన్ రావు ,షేక్ మహబూబ్ వలి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




Lokal App
India's No.1 Local news app
Download the app now

# పేదలకు నిత్యావసరాల పంపిణీ

Lokal
26 జులై

355 వీక్షించారు

భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో భారత అభ్యుదయ సేవా సమితి సభ్యులు కవిత ఆధ్వర్యంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు నిత్యవసరాల పంపిణీ జరిగినది. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు కవిత మాట్లాడుతూ.. పేదల కష్టాలను గుర్తించి వారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. భారత అభ్యుదయ సేవ సమితి వారి సహాయాన్ని లబ్ది పొందిన కుటుంబాల వారు హర్షం వ్యక్తం చేశారు.

వేమూరు  ఇన్ఫర్మేషనల్

2  0  0  4  1

# 70మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ







రేపల్లె (సత్యాగ్రహం) : పట్టణ పరిధిలో గల 70 మంది దివ్యాంగులకు 'బాస్' సమస్థ నిత్యవసర సరుకులు పంపిణీ చేసిందని ఎమ్మార్వో విజయశ్రీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వీరవల్లి కోటయ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆ సంస్థ అధినేత జోసఫ్ ఆంటోని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ కరోన కష్టకాలంలో దివ్యాంగులకు నిత్య అవసర సరుకులు పంపిణీ చేయటం ఆనందదాయకమన్నారు. ప్రతి ఒక్కరికి ఐదు కేజీలు బియ్యం కేజీ గోధుమపిండి లెటర్ ఆయిల్ కేజీకందిపప్పు కేజీ గోధుమ రవ్వ, సోప్స్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం రేపల్లె ఇన్చార్జి శివకృష్ణ అరుణ శ్రీ సేవా సంఘం పాల్గొన్నారు.